ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 04.12.2024 సమయం. 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. భారత నౌకాదళం విజయాలను గుర్తు చేసుకుంటూ ఈ రోజు దేశవ్యాప్తంగా నౌకాదళ దినోత్సవం జరుగుతుంది. పూరీలో జరిగే ప్రధాన కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పాల్గొంటారు.
2. మహారాష్ట్రలో కొత్తగా ఎన్నికైన బిజెపి ఎంఎల్ఏ లు ఈరోజు తమ శాసన సభా పక్ష నాయకుడిని ఎన్నుకుంటారు.
3. యూరోపియన్ అంతరిక్ష సంస్థకు చెందిన ప్రోబా త్రి ఉపగ్రహాలతో ఈరోజు ఇస్రో PSLV C 59 రాకెట్ ను శ్రీహరికోట నుంచి ప్రయోగిస్తోంది.
4. బంగ్లాదేశ్ లో హిందువులపై జరుగుతున్న దాడుల పట్ల యునైటెడ్ కింగ్డమ్ పార్లమెంట్, బ్రిటన్ సభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు.

--------------------

## NAVY DAY - PREZ

ఈ రోజు నౌకా దళ దినోత్సవం జరుపుకుంటున్నారు. ప్రతి ఏడాది డిసెంబర్ 4 వ తేదీన భారత నౌకాదళం సాధించే విజయాలను గుర్తించేందుకు ఈ దినోత్సవం జరుపుకుంటారు. సాయుధ దళాల సుప్రీం కమాండర్ అయిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నౌకాదళ దినోత్సవం సందర్భంగా జరిగే కార్యక్రమానికి హాజరవుతారు. నౌకాదళ ప్రధానాధికారి Admiral Dinesh K Tripathi నేతృత్వంలో జరిగే భారత

నౌకా దినోత్సవంలో భారత నౌకాదళం తన పటిమను ప్రదర్శిస్తుంది. 1971 లో భారత పాకిస్తాన్ యుద్ధంలో కీలకమైన నౌకాదళ దాడి Operation Trident వార్షికోత్సవం సందర్భంగా జరుగుతున్న ఈ కార్యక్రమంలో 15 నౌకలు, జలాంతర్గాములు 40 కి పైగా యుద్ధ విమానాలు ప్రదర్శనలో ఉంటాయి. భారత సముద్ర భద్రత కాపాడేందుకు నౌకాదళం, MiG-29K Hawk fighter jets ద్వారా గగనతల విన్యాసాలు, జలాంతర్గామి ఆపరేషన్స్, యుద్ధ నౌకల నుంచి రాకెట్ ప్రయోగాలు మొదలైన విన్యాసాలు జరుపుతుంది.

**NSD**

---------------------------

## PM- RAJNATH NAVY DAY

నౌకాదళ దినోత్సవం సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నౌకా దళ సిబ్బందికి శుభాకాంక్షలు తెలియచేశారు. నేవీకి చెందిన సాహసికులైన సిబ్బంది అసమానమైన ధైర్యం, అంకితభావంతో దేశ సౌభాగ్యానికి దోహదపడుతున్నారని, నౌకాదళ సుసంపన్నమైన చరిత్ర దేశావాసులందరికీ గర్వ కారణమనీ ప్రధానమంత్రి పేర్కొన్నారు. రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ కూడా ఈరోజు నౌకాదళ దినోత్సవం సందర్భంగా నౌకాదళ సిబ్బందికి వారి కుటుంబాలకు శుభాకాంక్షలు తెలియచేశారు.

**NSD**

--------------------

## ODISHA - PREZ VISIT

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఒడిశాలోని పూరీలో 12వ శతాబ్దానికి చెందిన శ్రీ జగన్నాథ స్వామి ఆలయాన్ని ఈ ఉదయం సందర్శించారు. జగన్నాథుడు,

బలభద్రుడు, సుభద్రాదేవి దర్శనం చేసుకుని ఆమె పూజలు చేశారు. ఒడిషా ముఖ్యమంత్రి Mohan Charan Majhi తదితర ప్రముఖులు రాష్ట్రపతి వెంట ఉన్నారు. ఆలయ దర్శనం అనంతరం పూరిలోని గోప బంధు ఆయుర్వేద మహా విద్యాలయ డెబ్బై ఐదవ వార్షికోత్సవానికి రాష్ట్రపతి హాజరయ్యారు.

**NSD**

-------------------------

## MAHA - BJP MEETING

మహారాష్ట్రలో కొత్తగా ఎన్నికైన బిజెపి ఎంఎల్ఏ లు ఈరోజు తమ శాసన సభా పక్ష నాయకుడిని ఎన్నుకుంటారు. ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్, గుజరాత్ మాజీ ముఖ్యమంత్రి విజయ్ రూపాని ఈ ఎన్నికలకు పరిశీలకులుగా వ్యవహరిస్తారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సమక్షంలో దక్షిణ ముంబై లోని ఆజాద్ మైదానంలో రేపు సాయంత్రం కొత్త ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారం చేస్తారు. బిజెపి నాయకుడు, మాజీ ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్ ముఖ్యమంత్రి పదవికి అభ్యర్థిగా ముందంజలో ఉన్నారు. బిజెపి నేతృత్వంలోని మహాయుతీ కూటమి ఇటీవల జరిగిన శాసన సభ ఎన్నికల్లో ఘన విజయం సాధించింది.

**NSD**

------------------

## KUWAIT FM

కువైట్ విదేశాంగ మంత్రి Abdullah Ali Al-Yahya మన దేశంలో రెండు రోజుల పాటు పర్యటించేందుకు నిన్న రాత్రి న్యూ ఢిల్లీ చేరుకున్నారు. ఆయన ఈరోజు ప్రధాన మంత్రి Narendra Modiని కలుసుకుంటారు. మన విదేశాంగ మంత్రి Dr S Jaishankarతో కూడా ఆయన సమావేశమౌతారు.

**NSD**

-------------------

## LS-RAILWAYS VAISHNAW

అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో రైలు పట్టాలని ఎప్పటికప్పుడు ఆధునికీకరిస్తున్నామని రైల్వే మంత్రి Ashwini Vaishnaw చెప్పారు. లోక్ సభ లో ఈరోజు ప్రశ్నోత్తరాల సమయంలో అనుబంధ ప్రశ్నలకు జవాబిస్తూ ఆయన, Automatic రైలు రక్షణ వ్యవస్థ 'Kavach' అభివృద్ధి పూర్తయిందని చెప్పారు. ప్రతి ప్రయాణీకుడి ప్రయాణానికి సబ్సిడీ ఇవ్వాలని రైల్వే శాఖ భావిస్తుందనీ మరొక ప్రశ్నకు జవాబుగా మంత్రి చెప్పారు. కేంద్రం ఇస్తున్న పూర్తి సబ్సిడీ కింద అందరూ ప్రయాణీకులందరికకి సౌకర్యం కల్పిస్తున్నామని చెప్పారు.

**NSD**

--------------------

## PAR - SUKHBIR ATTACK

పంజాబ్ మాజీ ఉప మఖ్యమంత్రి సుఖబీర్ సింగ్ బాదల్ పై ఈరోజు అమృత్ సర్ లోని స్వర్ణ దేవాలయం ప్రవేశద్వారం వద్ద హత్యా ప్రయత్నం జరిగింది. అకల్ తఖ్త్ తనకు విధించిన పరిహారంలో భాగంగా బాదల్ ప్రవేశద్వారం వద్ద చక్రాల కుర్చీలో కూర్చుని సేవ చేస్తుండగా నారాయణ సింగ్ అనే వ్యక్తి తన రివాల్వర్ తో ఆయనపై కాల్పులు జరిపినట్లు పోలీసులు తెలియజేశారు. అయితే ప్రవేశ ద్వారం వద్ద ఉన్న శిరోమణి గురుద్వారా ప్రబంధక్ కమిటీ కార్యకర్తలు వెంటనే ఆ వ్యక్తిపై దాడి చేయడంతో తుపాకీ తూటాలు గురి తప్పగా బాదల్ తృటిలో ప్రాణపాయం తప్పించుకున్నారు. కాల్పులు జరిపిన వ్యక్తిని పోలీసులకు అప్పగించారు. సుఖ

బీర్ సింగ్ బాదల్ భార్య, మాజీ పార్లమెంట్ సభ్యురాలు హర్ సిమ్రత్ కౌర్ దాడి గురించి విన్న వెంటనే స్వర్ణ దేవాలయానికి వెళ్లారు.

**NSD**

------------------

## REV. ISRO - PSLV C59 LAUNCH

భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఈరోజు పిఎస్ఎల్వి సి 59 రాకెట్ ను శ్రీహరికోటలోని సతీష్ ధావన్ అంతరిక్ష కేంద్రం నుంచి ప్రయోగిస్తుంది. ఈ సాయంత్రం 4 గంటల 8 నిమిషాలకు ఈ ప్రయోగం జరుగుతుంది. యూరోపియన్ అంతరిక్ష సంస్థకు చెందిన ప్రోబా త్రి ఉపగ్రహాలను పిఎస్ఎల్వి రాకెట్ కక్ష్యలోకి మోసుకుని పడుతుంది. భారత అంతరిక్ష పరిశోధన సంస్థ న్యూ స్పేస్ ఇండియా లిమిటెడ్ అనే పేరిట ఏర్పాటు చేసిన వాణిజ్య విభాగం యూరోపియన్ అంతరిక్ష సంస్థకు వాణిజ్య ప్రాతిపదికన ఈ ప్రయోగం నిర్వహిస్తోంది కక్షలోకి చేరుకున్న తర్వాత ప్రోబా త్రీ ఉపగ్రహాలు రెండుగా విడిపోతాయి. సూర్యుడి చుట్టూ ఉన్న పలయాన్ని ఆ చుట్టుపక్కల వాతావరణాన్ని ఈ ఉపగ్రహాల ద్వారా అధ్యయనం చేస్తారు. 144 మీటర్ల పొడవైన ఈ అంతరిక్ష నౌక 3,550 కిలోగ్రాముల బరువు ఉండి, Coronagraph Spacecraft, Occulter Spacecraft అనే రెండు ఉపగ్రహాలను అంతరిక్ష కక్షలోకి ప్రవేశపెడుతుంది.

**NSD**

---------------------

## UK MPs - BANGLADESH HINDUS

బంగ్లాదేశ్ లో హిందువులపై జరుగుతున్న అమానుషమైన దాడుల పట్ల యునైటెడ్ కింగ్డమ్ పార్లమెంట్ సభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు. బంగ్లాదేశ్ లో

పరిస్థితి ఆందోళన కలిగిస్తోందని యునైటెడ్ కింగ్డమ్ పార్లమెంటు దిగువ సభ కామన్స్ లో కన్జర్వేటివ్ పార్టీ ఎంపీ ప్రీతి పటేల్ ఈ పరిస్థితి తీవ్రంగా ఆందోళన కలిగిస్తోందని పేర్కొనగా మరొక ఎంపీ బాబ్ బ్లాక్ మన్ హిందువులు తీవ్రమైన దాడులకు గురవుతున్నారని, వారి ఇళ్ళను దగ్ధం చేసి వారి వ్యాపారాలను ధ్వంసం చేస్తున్నారని పేర్కొన్నారు. ఇదిలా ఉండగా, బంగ్లాదేశ్ లో ఉగ్రవాద దాడులు జరిగే అవకాశం ఉన్నందుకు తమ జాతీయులు ఆ దేశానికి ప్రయాణించవద్దని యునైటెడ్ కింగ్డమ్ కొత్తగా హెచ్చరిక జారీ చేసింది.

**NSD**

--------------------

**U-19 ASIA CUP CRICKET**:

అండర్ 19 ఏషియా కప్ క్రికెట్ టోర్నమెంట్లో ఈరోజు గ్రూప్ ఏ మూడవ మ్యాచ్లో భారత్ యునైటెడ్ తో తలపడుతోంది. toss గెలిచిన united అరబ్ ఎమిరేట్స్ జట్టు ముందు batting చేస్తోంది. కడపటి వార్తలు అందేసరికి 24 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 83 పరుగులు చేసింది. మరొక గ్రూప్ మ్యాచ్లో పాకిస్తాన్ దుబాయ్ అంతర్జాతీయ స్టేడియంలో జపాన్ తో ఆడనుంది. గ్రూప్-ఏ లో భారత్ ప్రస్తుతం రెండవ స్థానంలో నిలవడంతో సెమి ఫైనల్లో స్థానం సంపాదించుకునేందుకు యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ తో ఈ రోజు జరిగే మ్యాచ్లో తప్పనిసరిగా విజయం సాధించవలసి ఉంటుంది.

**NSD**

---------------------

**HOCKEY**

పురుషుల హాకీ జూనియర్ ASIA కప్ ఫైనల్ మ్యాచ్ లో క్రితం సారి ఛాంపియన్

భారత జట్టు, ఈ రోజు చిరకాల ప్రత్యర్థి పాకిస్తాన్ తో తలపడుతుంది. ఒమాన్ లోని మస్కట్ లో ఈ రోజు ఈ ఫైనల్ మ్యాచ్ జరుగుతుంది. భారత కాలమానం ప్రకారం రాత్రి 8:30 కి ఈ మ్యాచ్ ప్రారంభమౌతుంది.

**NSD**

------------------

## INDIA - COP16:

బలవంతపు వలసలకు కారణమవుతున్న భూసారం నష్టం సమస్యను ఎదుర్కొనేందుకు అంతర్జాతీయంగా సమిష్టి సహకారం అవసరమని మన దేశం కాప్ 16 వాతావరణ సదస్సులో పిలుపునిచ్చింది. కేంద్ర పర్యావరణ అటవీ వాతావరణ మార్పుల మంత్రి భూపేంద్ర యాదవ్ సౌదీ అరేబియా రాజధాని రియాజ్ లో జరుగుతున్న ఎడారికరణ పై పోరాటం అనే సదస్సులో ఈ విషయం చెప్పారు. మంత్రి స్థాయి చర్చలలో పాల్గొంటూ ఆయన మెరుగైన అవకాశాల కోసం అనాదిగా వలస అనేది సాధారణమైనప్పటికీ జీవనోపాధి కోసం బలవంతంగా వలస వెళ్లాల్సి రావడం అనేది భూసారం నష్టం కరువు వల్ల జరుగుతుందని ఉత్పాదన తగ్గిపోవడంతో జీవనోపాధి కోసం వెతుక్కుంటూ ప్రజల బలవంతంగా వలసలు పోతున్నారని చెప్పారు.

**NSD**

------------------------

## REV. LS - BANKING LAW

2024 బ్యాంకింగ్ చట్టాల సవరణ బిల్లును లోక్ సభ నిన్న ఆమోదించింది 1934 రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చట్టాన్ని, 1949 బ్యాంకింగ్ నియంత్రణ చట్టాన్ని, 1955 స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చట్టాన్ని, 1970 బ్యాంకింగ్ కంపెనీల కొనుగోలు

బదిలీ చట్టాన్ని, 1980 బ్యాంకింగ్ కంపెనీల కొనుగోలు బదిలీ చట్టాన్ని సవరించేందుకు ఈ బిల్లును ప్రవేశపెట్టారు. బ్యాంక్ ఖాతాలో నామినిల ప్రత్యామ్నాయాన్ని ప్రస్తుతం ఉన్న ఒకటి నుంచి నాలుగుకి పెంచాలని బిల్లులో ప్రతిపాదించారు.

**NSD**

-------------------------

**SHUKLA::HK MP-I 04.12.2024**

**REV. ISRO - PSLV C59 LAUNCH**

Indian Space Research Organisation will launch PSLV C59 carrying European Space Agency's PROBA 3 satellite from the Sathish Dhawan Space Centre at Sriharikota at 4.08 PM today. Proba 3 is a commercial dedicated mission of the NewSpace India limited to ISRO. PSLV C59 will inject the spacecraft into a highly elliptical orbit to demonstrate precise formation flying. The Countdown began at 2.38 pm yesterday and is progressing smoothly. More from our correspondent:

**JOY/CHENNAI/MAIL/0748**

**SHUKLA MP-I 04.12.2024**

**NAVY DAY**

Navy day is being celebrated today. The day is celebrated on 4th of December every year to recognize the achievements and role of the Indian Navy. It was on this day in 1971, during Operation Trident, the Indian Navy sank four Pakistani vessels including PNS Khaibar, killing hundreds of Pakistani Navy personnel.

**Various Sources/0528**

**SB DP-1 04.12.2024**

**NAVY- RAJNATH**

Raksha Mantri Rajnath Singh extended greetings to all Indian Navy personnel and their families on the occasion of Navy Day. In a social media post, Mr Singh said that Indian Navy is an important pillar in the national

security architecture and safeguarding India's Maritime Security. He said that Navy plays a pivotal role in ensuring safe, secure and stable seas reaffirming India's stature as the Preferred Security Partner and First Responder in the Indian Ocean Region.

**<><>AMAN/0918**

**SB : PAWAN DP-I 04.12.2024**

**AMRITSAR - FD CM BADAL**

Former Deputy Chief Minister Sukhbir Badal has been fired upon at the entrance of the Golden Temple, Amritsar. However, he is safe. He was serving the penance, given by the Akal Takhat, recently, as a Sewadar at the entrance of the Golden Temple. The shooter was overpowered soon after. More details awaited.

**RAJES BALI/JALALNDHAR/MAIL/1019 HRS**

**SHUKLA::HK MP-I 04.12.2024**

**PREZ - NAVY DAY**

President Droupadi Murmu will attend the Navy Day celebrations as Chief Guest at the Blue Flag Beach in Puri, Odisha this afternoon. It will showcase over 15 ships, submarines, and more than 40 aircraft, with support from Marine Commandos and personnel from the Indian Army. Aiming to highlight the Navy's capabilities and its dedication in protecting India's maritime interests, the event will demonstrate aerial manoeuvres by MiG-29K and Hawk fighter jets, combat exercises by MARCOS, submarine operations, amphibious landings, and rocket firing from warships. More from our correspondent:

**PRAKASH DASH/BHUBANESWAR/MAIL/0702**

**SB : PAWAN DPP 04.12.2024**

**LS-RAILWAYS VAISHNAW**

Minister for Railways Ashwini Vaishnaw has said that railway tracks are being continuously upgraded to match the latest technology. Replying to supplementaries in Lok Sabha during Question Hour today, Mr Vaishnaw said that development of Automatic Train Protection system 'Kavach' has been completed. In another supplementary, the Minister said that Railways has aimed to subsidise travel for every passenger. He said, all passengers are covered under a total subsidy provided by the Centre.

<><><>

**PARLIAMENT TEAM/1153 HRS**

**SHUKLA MP-II 04.12.2024**

**UK MPs - BANGLADESH HINDUS**

UK MPs have raised concern over ethnic cleansing of Hindus in Bangladesh. An urgent issue was tabled in the House of Commons in UK's parliament over the worrisome situation in Bangladesh. Conservative MP Priti Patel called the situation in Bangladesh deeply concerning. Referring to the surge in incidents of violence, vandalism, and desecration targeting Hindu minorities, Ms Patel said, the country is witnessing uncontrolled violence in many quarters. Another MP, Bob Blackman said, Hindus are suffering with their houses being burned and their businesses ransacked. He said, this is a clear issue of an attempt at the ethnic cleansing of Hindus from Bangladesh. Labour Party MP Barry Gardiner has asked for an urgent session in the British parliament to discuss the situation in Bangladesh.

Informing the House about initiatives taken by Britain so far, the foreign office in-charge for the Indo-Pacific region, Catherine West said that UK is among the first countries to take up the issue with Dhaka. Ms West also said that the UK Foreign, Commonwealth and Development Office (FCDO) is closely monitoring those developments.

**Various Sources/0651**

**SHUKLA MP-I**
**04.12.2024**

**KUWAIT FM**

Foreign Minister of Kuwait Abdullah Ali Al-Yahya arrived last night in New Delhi on a two-day visit to India. He will call on Prime Minister Narendra Modi today. He will also hold a meeting with External Affairs Minister Dr S Jaishankar. In a social media post, the Ministry of External affairs has said that this visit will further strengthen India-Kuwait multifaceted relations.

**<><>AMAN/0808**

**SB DP-I**
**04.12.2024**

**PM-NAVY DAY**

Prime Minister Narendra Modi has extended his greetings to the Indian Navy personnel on the occasion of Navy Day. In a social media post, Mr Modi wrote, the valiant personnel of the Navy protect the country's seas with unmatched courage and dedication. He added that their commitment ensures the safety, security and prosperity of the nation. Further, Mr Modi said the Indians take great pride in the Navy's rich maritime history.

**BHANU/1106 HRS**